

ఖాజగూడలో తెలంగాణ తల్లి చిత్రపటానికి క్షీరాభిషేకం చేసి నినాదాలిస్తున్న మాజీ కార్పొరేటర్ కొమిరిశెట్టి సాయిబాబా, బీఆర్‌ఎస్ శ్రేణులు



మోతీనగర్ చౌరస్తాలో తెలంగాణ తల్లి విగ్రహానికి క్షీరాభిషేకం చేస్తున్న మాజీ కార్పొరేటర్ తూము శ్రావణ్‌కుమార్, బీఆర్‌ఎస్ శ్రేణులు



తెలంగాణ తల్లి విగ్రహానికి క్షీరాభిషేకం చేస్తున్న వివేకానందనగర్ కార్పొరేటర్ మాధవరం రోజాదేవి, మాజీ కార్పొరేటర్ మాధవరం రంగారావు, బీఆర్‌ఎస్ శ్రేణులు

# తెలంగాణ తల్లికి క్షీరాభిషేకం

- తల్లి విగ్రహంతో రాజకీయమా!
- విగ్రహ ఆకృతిని మార్చడంపై ఆగ్రహం
- తెలంగాణ అస్థిత్వంపై కాంగ్రెస్ దాడి
- బీఆర్‌ఎస్ శ్రేణుల ఆగ్రహం.. నిరసనలు

మియాపూర్, డిసెంబర్ 10: తెలంగాణ తల్లి విగ్రహాన్ని సీఎం రేవంత్‌రెడ్డి మార్చటాన్ని నిరసిస్తూ బీఆర్‌ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్ పిలుపు మేరకు శేరిలింగంపల్లి నియోజకవర్గంలో మంగళవారం తెలంగాణ తల్లి విగ్రహానికి క్షీరాభిషేకం చేశారు. వివేకానందనగర్ డివిజన్ కార్పొరేటర్ మాధవరం రోజాదేవి, మాజీ కార్పొరేటర్ మాధవరం రంగారావుల ఆధ్వర్యంలో గోవింద్ హోటల్ చౌరస్తాలోని తెలంగాణ తల్లి విగ్రహానికి పంచామృతంతో పార్టీ శ్రేణులు అభిషేకం చేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ.. ఉద్యమంతో పుట్టింది తెలంగాణ తల్లి విగ్రహమని, కోట్లాది ప్రజల ఆకాంక్షను, సంస్కృతి సంప్రదాయాలు ప్రతిబింబించేలా నాటి సీఎం కేసీఆర్ కవులు కళాకారుల ఆలోచనలతో ఆ విగ్రహాన్ని రూపొందించారన్నారు. నేటి సీఎం రేవంత్‌రెడ్డి కేవలం పార్టీ అదిష్టానం మెప్పు కోసం విగ్రహాన్ని మార్చారని పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో పార్టీ నేతలు నిమ్మల సంతోష్, మాచర్ల భద్రయ్య, గొట్టిముక్కల పెద్ద భాస్కర్‌రావు, ఎర్రబెల్లి సతీశ్‌రావు, రాముల గౌడ్, ఆంజనేయులు, జగదీశ్, యశ్వంత్, వాసు, రవీంద్రరావు, బాబు, కొండల్, శేఖర్, రామారావు, తదితరులు పాల్గొన్నారు.

## చరిత్రను మార్చాలనుకునేది మూర్ఖులే..

శేరిలింగంపల్లి: చరిత్రను మార్చాలనుకునేది మూర్ఖులేనని, తెలంగాణ తల్లి విగ్రహాన్ని మార్చడం తెలంగాణ అస్తిత్వం, ఆత్మగౌరవంపై దాడి అని శేరిలింగంపల్లి సీనియర్ నాయకులు, మాజీ కార్పొరేటర్ కొమిరిశెట్టి సాయిబాబా అన్నారు. గచ్చిబౌలి డివిజన్‌లోని ఖాజగూడ బీఆర్‌ఎస్ పార్టీ కార్యాలయంలో మంగళవారం తెలంగాణ తల్లి చిత్రపటానికి క్షీరాభిషేకం చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. ప్రభుత్వాలు మారితే ప్రజల తలరాతలు మారాలి.. కానీ, తెలంగాణ తల్లిని మార్చడం కాంగ్రెస్ పార్టీ మూర్ఖత్వానికి నిదర్శనమని అన్నారు. తెలంగాణ అస్థిత్వం, ఆత్మగౌరవంపై దాడిచేస్తున్నారని, ప్రజల ఆగ్రహానికి గురైన ఏ ప్రభుత్వం ఎక్కువ కాలం నిలబడదని అన్నారు. రేవంత్ సర్కార్ ప్రజా వ్యతిరేఖ విధానాలను తెలంగాణ ప్రజలు గమనిస్తున్నారని దీనికి తగిన మూల్యం చెల్లించుకోక తప్పదని హెచ్చరించారు. బీఆర్‌ఎస్ నాయకులు చెన్నంరాజు ముదిరాజ్, జగదీశ్, నారాయణ, శ్రీనివాస్, మధు తదితర నాయకులు పాల్గొన్నారు.

## హస్తం గుర్తుతో ఉన్న తెలంగాణ తల్లి మాకొద్దు

మూసాపేట: హస్తం గుర్తుతో ఉన్న తెలంగాణ తల్లి మాకొద్దని బీఆర్‌ఎస్ మూసాపేట డివిజన్ మాజీ కార్పొరేటర్ తూము శ్రావణ్‌కుమార్ అన్నారు. మంగళవారం ఎమ్మెల్యే మాధవరం కృష్ణారావు ఆదేశాల మేరకు డివిజన్ పరిధిలోని మోతీనగర్ చౌరస్తాలో ఉన్న తెలంగాణ తల్లి విగ్రహానికి స్థానిక బీఆర్‌ఎస్ నేతలతో కలిసి క్షీరాభిషేకం చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. పేదల బతుకులు మార్చుమని ప్రజలు అధికారం ఇస్తే రేవంత్‌రెడ్డి విగ్రహాలు మార్చి ఆనందపడుతున్నారన్నారు. తెలంగాణ సంస్కృతికి, సంప్రదాయానికి ప్రతీక అయిన బతుకమ్మను మర్చిపోతారా..? అని ప్రశ్నించారు. కేసీఆర్ ఆనవాళ్లను తుడిచి వేయాలనే ఆలోచనలో రేవంత్ రెడ్డి తప్పుల మీద తప్పులు చేస్తున్నారని అన్నారు. ప్రజలకు మేలు చేసే పనులు చేసి మంచి పేరు తెచ్చుకోవాలని హితవు పలికారు. కార్యక్రమంలో డివిజన్ అధ్యక్షుడు అంబటి శ్రీనివాస్, సీనియర్ నాయకులు జిల్లా గోపాల్, నపారి చంద్రశేఖర్, కర్క రవీందర్, తుకారాం, శివశంకర్, రాజు, రవి, ఈశ్వర్, అక్షయ్, ప్రదీప్, రమాదేవి, లావణ్య, శోభ పాల్గొన్నారు.

## బాలయ్యనగర్ బస్తీలో..

దుండిగల్: గాజులరామారం డివిజన్ పరిధి, బాలయ్యనగర్ బస్తీలోని తెలంగాణ తల్లి విగ్రహానికి డివిజన్ బీఆర్‌ఎస్ పార్టీ అధ్యక్షుడు డి.విజయ్‌రాంరెడ్డి క్షీరాభిషేకం చేశారు. అనంతరం అమ్మవారి విగ్రహానికి పూలమాల వేసి ప్రణమిల్లారు. కార్యక్రమంలో సీనియర్ నాయకులు కస్తూరి బాల్‌రాజు, అడ్వొకేట్ కమలాకర్, తిరుపతియాదవ్, ఆసీఫ్, నాగేశ్, పార్వతి, చిన్న, తదితరులు పాల్గొన్నారు.



బాలయ్యనగర్ బస్తీలో తెలంగాణ తల్లి విగ్రహానికి క్షీరాభిషేకం చేస్తున్న నేతలు

## నేడు తెలంగాణ తల్లి విగ్రహాలకు క్షీరాభిషేకం

### కూకట్‌పల్లి ఎమ్మెల్యే మాధవరం కృష్ణారావు



కేపీహెచ్‌బీ కాలనీ, డిసెంబర్ 10: బీఆర్‌ఎస్ పార్టీ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్ పిలుపు మేరకు కూకట్‌పల్లి నియోజకవర్గంలోని తెలంగాణ తల్లి విగ్రహాలకు క్షీరాభిషేకం చేయాలని ఎమ్మెల్యే మాధవరం కృష్ణారావు పిలుపునిచ్చారు. నేడు ఆయా డివిజన్‌ల పరిధిలో కొలువైన తెలంగాణ తల్లి విగ్రహాలకు క్షీరాభిషేకం చేయడంతో పాటూ.. పూలమాలలు వేసి పూజించాలని కోరారు. తెలంగాణ రాష్ట్ర సంస్కృతి సంప్రదాయాలను ప్రతిబింబించేలా తెలంగాణ తల్లి విగ్రహాన్ని రూపొందించి, పదేండ్లుగా పూజించడం జరిగిందన్నారు. కానీ... నేడు కాంగ్రెస్ ప్రభుత్వం తెలంగాణ తల్లి విగ్రహాన్ని తీసేసి.. బతుకమ్మ లేని కాంగ్రెస్ తల్లి విగ్రహాన్ని ఏర్పాటు చేయడం బాధకరమన్నారు. ప్రభుత్వం తీసుకున్న నిర్ణయానికి నిరసనగా చేపట్టే కార్యక్రమంలో బీఆర్‌ఎస్ పార్టీ నేతలు, కార్యకర్తలు, తెలంగాణ వాదులందరూ పాల్గొని విజయవంతం చేయాలని కోరారు.




## సత్‌జ్ఞాన్ హైస్కూల్‌లో ఉచిత కంటి వైద్యశిబిరం



సత్‌జ్ఞాన్ స్కూల్‌లో విద్యార్థులకు కంటి వైద్యపరీక్షల శిబిరాన్ని ప్రారంభించిన స్కూల్ కరస్పాండెంట్ లయన్ చింతల మల్లేశం తదితరులు

కుత్బుల్లాపూర్, డిసెంబర్ 10: లయన్స్ క్లబ్ ఆఫ్ హైదరాబాద్ మీర్‌పేట్ చారిటబుల్ ట్రస్ట్ ఎంఎస్‌రెడ్డి లయన్స్ హాస్పిటల్ ఆధ్వర్యంలో కుత్బుల్లాపూర్ వెంకటేశ్వరనగర్ సత్ జ్ఞాన్ హైస్కూల్ విద్యార్థులకు మంగళవారం ఉచిత కంటి వైద్య పరీక్షలు నిర్వహించారు. ఈ సందర్భంగా పాఠశాల కరస్పాండెంట్ లయన్ చింతల మల్లేశం మాట్లాడుతూ.. చిన్న వయస్సులోనే ఫోన్లు, టీవీలు, ట్యాబ్స్ విద్యార్థులు ఎక్కువగా చూడటం ద్వారా కంటి చూపు మందగించి.. తమ అమూల్యమైన భవిష్యత్‌ను ఇబ్బందుల్లోకి నెట్టివేయడం బాధాకరమని, అలాంటి వారి కోసం లయన్స్ క్లబ్ ఆధ్వర్యంలో ఉచిత కంటి వైద్య శిబిరం ఏర్పాటు చేయడం అభినందనీయమన్నారు. హాస్పిటల్ చైర్మన్ లయన్ చింతల రామచందర్ సమక్షంలో దాదాపు 1500 మంది విద్యార్థులకు ఉచితంగా కంటి వైద్య పరీక్షలు చేయించారు. ఈ కార్యక్రంలో డా.శాలిని, డా.శ్రావణి, సీఈసీ నరేందర్, లయన్ నారాయణరావు, ఉపాధ్యాయులు పాల్గొన్నారు.

## నిజాంపేట్ జెడ్పీ హైస్కూల్‌లో ఘనంగా స్వయంపాలన



దుండిగల్, డిసెంబర్ 10: నిజాంపేట్ జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో మంగళవారం స్వయంపాలన దినోత్సవాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా విద్యార్థులే ఉపాధ్యాయులుగా మారి సహవిద్యార్థులకు పాఠాలు బోధించారు. కార్యక్రమంలో విద్యాశాఖ మంత్రిగా కుమారి మేఘనశ్రీ, విద్యాశాఖ ప్రిన్సిపల్ సెక్రటరీగా దీపిక, పాఠశాల సంచాలకులుగా సైదులు నాయక్, ఆర్జేడీగా కృష్ణవేణి, జిల్లా కలెక్టర్‌గా టి.అశోక్, డిప్యూటీ కలెక్టర్‌గా సాగర్, జిల్లా విద్యాశాఖ అధికారిగా సహస్ర, జిల్లా ఉప విద్యాధికారిగా విజయదుర్గ, మండల విద్యాధికారిగా ప్రవళిక, ప్రధానోపాధ్యాయురాలిగా వైష్ణవి వ్యవహరించారు. పాఠశాల ప్రధానోపాధ్యాయులు రఘునాథ్ మాట్లాడుతూ.. ఉపాధ్యాయ వృత్తి ఎంతో పవిత్రమైనది, ఉపాధ్యాయ పాత్రలో విద్యార్థులు ఒదిగిపోయి చక్కగా పాఠాలు బోధించడం అభినందనీయం అన్నారు. ఇదే స్ఫూర్తితో జీవితంలో క్రమశిక్షణతో ఉండి మంచి బాటలో పయనించి ఉన్నతస్థాయికి ఎదగాలని ఆకాంక్షించారు. ఈ కార్యక్రమంలో పాఠశాల ఉపాధ్యాయులు, విద్యార్థులు సిబ్బంది పాల్గొన్నారు.

## నాణ్యతా ప్రమాణాలతో రహదారుల నిర్మాణం చేయాలి



ప్రజల సౌకర్యం కోసం లక్షలాది నిధులు వెచ్చించి చేపడుతున్న పనులను నాణ్యతతో సకాలంలో పూర్తి చేయాలని మియాపూర్ కార్పొరేటర్, బల్దియా స్టాండింగ్ కౌన్సిల్ సభ్యుడు ఉప్పలపాటి శ్రీకాంత్ పేర్కొన్నారు. మెరుగైన రవాణా వసతి కోసం నిర్మిస్తున్న రహదారి పనులను పూర్తి నాణ్యతా ప్రమాణాలను పాటించాలన్నారు. డివిజన్ పరిధిలోని బొల్లారం ప్రధాన రహదారి నుంచి బీకేఎన్‌క్లేవ్, రెడ్డి కాలనీ, ప్రజా షెల్టర్, మక్తా మహబూబ్‌పేట్ వరకు నూతనంగా నిర్మిస్తున్న సీసీ రోడ్డు పనులను పరిశీలించారు. ఈ కార్యక్రమంలో ఏఈ సంతోష్, నవీన్, అన్వర్, కాలనీ వాసులు మల్లికార్జున్‌రెడ్డి, కరీ ముల్లా, శ్రీకాంత్ పాల్గొన్నారు.

*– మియాపూర్, డిసెంబర్ 10*

## బ్యాచిలర్ ఆఫ్ స్పెషల్ ఎడ్యుకేషన్ పరీక్ష తేదీల ఖరారు

ఉస్మానియా యూనివర్సిటీ, డిసెంబర్ 10: ఉస్మానియా యూనివర్సిటీ పరిధిలోని బ్యాచిలర్ ఆఫ్ స్పెషల్ ఎడ్యుకేషన్ పరీక్ష తేదీలను ఖరారు చేసినట్లు ఓయూ కంట్రోలర్ ఆఫ్ ది ఎగ్జామినేషన్స్ ప్రొఫెసర్ శశికాంత్ ఒక ప్రకటనలో తెలిపారు. బీఈడీ స్పెషల్ ఎడ్యుకేషన్ (ఎల్‌డీ/ఐడీ/హెచ్‌ఐ/ఏఎస్‌డీ) రెండో సెమిస్టర్ రెగ్యులర్, బ్యాక్‌లాగ్, నాలుగో సెమిస్టర్ రెగ్యులర్, బ్యాక్‌లాగ్, ఇంప్రూవ్‌మెంట్, మొదటి సెమిస్టర్ బ్యాక్‌లాగ్, మూడో సెమిస్టర్ బ్యాక్‌లాగ్, ఇంప్రూవ్‌మెంట్ పరీక్షలను ఈ నెల 24వ తేదీ నుంచి నిర్వహించనున్నట్లు పేర్కొన్నారు. పరీక్ష తేదీల పూర్తి వివరాలను ఓయూ వెబ్‌సైట్ www.osmania.ac.inలో చూసుకోవచ్చని సూచించారు.

## డిప్లొమా ఇన్ రేడియోలాజికల్ ఫిజిక్స్ కోర్సు ప్రవేశాల గడువు పెంపు

ఉస్మానియా యూనివర్సిటీ, డిసెంబర్ 10: ఉస్మానియా యూనివర్సిటీ పరిధిలోని పోస్ట్ ఎమ్మెస్సీ డిప్లొమా ఇన్ రేడియోలాజికల్ ఫిజిక్స్ కోర్సులో ప్రవేశాల గడువును పొడగించినట్లు ఓయూ డైరెక్టరేట్ ఆఫ్ అడ్మిషన్స్ డైరెక్టర్ ప్రొఫెసర్ ఐ.పాండురంగారెడ్డి తెలిపారు. నగరంలోని పలు ప్రముఖ ఆస్పత్రుల సహకారంతో ఫిజిక్స్ విభాగం అందిస్తున్న ఈ కోర్సులో చేరేందుకు ఫిజిక్స్, న్యూక్లియర్ ఫిజిక్స్‌లో కనీసం 60 శాతం మార్కులతో పీజీ పూర్తి చేసి ఉండాలని చెప్పారు. ప్రవేశ పరీక్ష ద్వారా ప్రవేశాలు నిర్వహిస్తామని పేర్కొన్నారు. దరఖాస్తులను రూ.500 అపరాధ రుసుముతో ఈనెల 19 వరకు స్వీకరిస్తామని అన్నారు. ప్రవేశ పరీక్షను ఈనెల 21వ తేదీన నిర్వహిస్తామన్నారు. ఇతర వివరాలకు www.ouadmissions.com, www.osmania.ac.in వెబ్‌సైట్‌లలో చూసుకోవచ్చని సూచించారు.

## అఖిల భారత వడ్డెర సంక్షేమ సంఘం నూతన కార్యవర్గం

దుండిగల్, డిసెంబర్ 10: అఖిల భారత వడ్డెర సంక్షేమసంఘం తెలంగాణ రాష్ట్ర మహిళా విభాగం అధ్యక్షురాలిగా కుంచపు రమ నియమితులయ్యారు. ఈ మేరకు మంగళవారం గాజులరామారం సర్కిల్, షాపూర్‌నగర్‌లోని ఉషోదయ టవర్స్‌లో సంఘం విస్తృత స్థాయి సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా తెలంగాణ రాష్ట్ర మహిళా అధ్యక్షురాలుగా కుంచపు రమ, రాష్ట్ర యూత్ అధ్యక్షుడిగా నల్గొండ వాస్తవ్యులు బొంత చిరంజీవి, ప్రధాన కార్యదర్శులుగా హైదరాబాద్ వాస్తవ్యులు సంపంగి వెంకటేశ్‌ను నియమిస్తూ నియామక పత్రాలు అందజేశారు. ఈ కార్యక్రమంలో జాతీయ అధ్యక్షుడు వేములు లక్ష్మణ్, ప్రధాన కార్యదర్శి గుంజ శ్రీనివాస్, జాతీయ మహిళా విభాగం అధ్యక్షురాలు వేముల తిరుమల దేవి, ఉపాధ్యక్షురాలు గుంజ రేణుక, జాతీయ యువజన విభాగం అధ్యక్షులు రమేశ్ మంజల్కర్ తదితరులు పాల్గొన్నారు.

## సమస్యల పరిష్కారానికి కృషి



అభివృద్ధి పనులను ప్రారంభిస్తున్న కార్పొరేటర్ సబీహాబేగం

అల్లాపూర్, డిసెంబర్ 10: స్థానికంగా నెలకొన్న సమస్యలను ఎమ్మెల్యే మాధవరం కృష్ణారావు దృష్టికి తీసుకెళ్లి వాటి పరిష్కారానికి కృషి చేస్తానని కార్పొరేటర్ సబీహాబేగం పేర్కొన్నారు. మంగళవారం డివిజన్ పరిధి పర్వత్ నగర్ ప్రైమరీ హెల్త్ సెంటర్ ముందు నుంచి దిగువనున్న గాయత్రినగర్ హరిహర దేవస్థానం దారిలో మ్యాన్‌హోల్స్‌పై వర్షపునీరు సాఫీగా వెళ్లేందుకు గ్రిల్ మూతల నిర్మాణ పనులను ప్రారంభించారు.

## అభివృద్ధి పనులను త్వరితగతిన పూర్తి చేయాలి



సీసీ రోడ్డు పనులను పరిశీలిస్తున్న కార్పొరేటర్ మంజులరెడ్డి

కొండాపూర్, డిసెంబర్ 10: అభివృద్ధి పనులను వేగంగా, నాణ్యతాప్రమాణాలతో పూర్తి చేయాలని చందానగర్ డివిజన్ కార్పొరేటర్ మంజుల రఘునాథరెడ్డి అన్నారు. మంగళవారం సురక్ష ఎన్‌క్లేవ్‌లో రూ.30లక్షల అంచనా వ్యయంతో కొనసాగుతున్న సీసీ రోడ్డు పనులను ఇంజినీరింగ్ ఏఈ సంతోష్ రెడ్డి, కాలనీవాసులతో కలిసి పరిశీలించారు.

## ఘనంగా మానవ హక్కుల దినోత్సవం..



అంతర్జాతీయ మానవ హక్కుల దినోత్సవం సందర్భంగా హ్యూమన్ రైట్స్ కౌన్సిల్ ఫర్ ఇండియా ఆధ్వర్యంలో కేపీహెచ్‌బీ కాలనీ ప్రశాంతి వృద్ధాశ్రమం, అమీన్‌పూర్‌లోని ది నెస్ట్ ఓల్డ్ ఏజ్ హోమ్‌లో వృద్ధులకు మధ్యాహ్న భోజనం, అరటి పండ్లను పంపిణీ చేశారు. కార్యక్రమంలో హెచ్‌ఆర్‌సీఐ చైర్మన్ చెన్నుపాటి శ్రీకాంత్, నరిసింహరావు, తిరుమలరావు, తక్దీర్, సన, వెంకట్‌రెడ్డి, సాయికుమార్, మహేష్, మౌనిక, గీతా తదితరులు పాల్గొన్నారు.

*– కేపీహెచ్‌బీ కాలనీ, డిసెంబర్ 10*

## విద్యార్థుల ఆత్మహత్యలు ప్రభుత్వానికి పట్టవా..

మియాపూర్, డిసెంబర్ 10: తెలంగాణ రాష్ట్రంలో ఇప్పటి వరకు 49 మంది ఇంటర్ విద్యార్థులు ఆత్మహత్యలకు పాల్పడినా ప్రభుత్వం నిమ్మకు నీరెత్తినట్లు వ్యవహరిస్తున్నదని ఏఐఎఫ్‌డీఎస్ రాష్ట్ర అధ్యక్షుడు పెల్ల మురళి విమర్శించారు. ఇంత జరుగుతున్నా ప్రభుత్వం స్పందించకపోవటం సిగ్గుచేటన్నారు. 2 నెలల వ్యవధిలోనే మాదాపూర్, కొండాపూర్, మియాపూర్, బాచుపల్లి, నిజాంపేట్‌లోనే 9 మంది విద్యార్థులు ఆత్మహత్యలకు పాల్పడ్డారని పేర్కొన్నారు. ఏఐఎఫ్‌డీఎస్ గ్రేటర్ కమిటీ ఆధ్వర్యంలో కార్పొరేట్ కళాశాలల దోపిడీ, విద్యార్థుల ఆత్మహత్యలు అనే అంశంపై మియాపూర్‌లో మంగళవారం రౌండ్ టేబుల్ సమావేశం శ్రీకాంత్ అధ్యక్షతన జరిగింది. ప్రభుత్వం తన నిర్లక్ష్యాన్ని వీడి కార్పొరేట్ కళాశాలపై దృష్టి పెట్టాలని, దోపిడీని అరికట్టేలా కఠినంగా వ్యవహరించాలని మురళి డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో పవన్‌కుమార్, శేరిలింగంపల్లి నాయకులు ధర్మతేజ, నాగరాజు విద్యార్థి సంఘాల నాయకులు పాల్గొన్నారు.

## ఎమ్మెల్యే కేపీ వివేకానందను కలిసిన ప్రజలు



కుత్బుల్లాపూర్, డిసెంబర్ 10: కుత్బుల్లాపూర్ ఎమ్మెల్యే కేపీ వివేకానంద్‌ను మంగళవారం నియోజకవర్గానికి చెందిన పలు సంక్షేమ సంఘాల ప్రతినిధులు, ప్రజలు దండముడిలోని తన క్యాంపు కార్యాలయంలో మర్యాదపూర్వకంగా కలిశారు. వివిధ సమస్యలను స్వీకరించి సంబంధిత అధికారులతో మాట్లాడి, సమస్యలను త్వరితగతిన పరిష్కరించేలా చొరవ తీసుకోవాలని సూచించారు.



ఇటీవలే అనారోగ్యంతో మృతి చెందిన కొండాపూర్‌లోని 8వ పోలీసు బెటాలియన్ కానిస్టేబుల్ జీ యుగేందర్ కుటుంబ సభ్యులకు మంగళవారం భద్రత నుంచి రావాల్సిన మొత్తం రూ.7,44,760 చెక్కును ఆయన తల్లిదండ్రులు మల్లయ్య, రఘునమ్మలకు బెటాలియన్ కమాండెంట్ సి.సన్నీ అందజేశారు. – కొండాపూర్, డిసెంబర్ 10

## విద్యార్థి అదృశ్యం



ప్రకాశ్ (ఫైల్)

మియాపూర్, డిసెంబర్ 10: విద్యార్థి అదృశ్యమైన ఘటన మియాపూర్ ఠాణా పరిధిలో జరిగింది. పోలీసులు తెలిపిన వివరాల ప్రకారం.. మియాపూర్ గోకుల్ ప్లాట్స్‌కు చెందిన దినసరి కూలీ ఈశ్వరయ్య కుమారుడు ప్రకాశ్(14) మియాపూర్ ప్రభుత్వ ఉన్నత పాఠశాలలో పదో తరగతి చదువుతున్నాడు. 20 రోజులుగా పాఠశాలకు వెళ్లకుండా ఇంట్లో ఉంటున్న ప్రకాశ్‌ను తల్లి మందలించింది. దీంతో ఈనెల 9న పాఠశాలకు వెళ్తున్నట్లు చెప్పి ఇంట్లో నుంచి వెళ్లాడు. సాయంత్రమైన ఇంటికి రాకపోవటంతో పాఠశాల పరిసరాల్లో కుమారుడి ఆచూకీ కోసం ప్రయత్నించినా ఫలితం లభించలేదు. దీంతో మియాపూర్ ఠాణాలో ఫిర్యాదు చేయగా మిస్సింగ్ కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నట్లు తెలిపారు.

**NOTICE**

**IN THE COURT OF THE HONOURABLE SENIOR CIVIL JUDGE-CUM- V ADDITIONAL CHIEF JUDICIAL MAGISTRATE, RANGA REDDY DISTRICT AT KUKATPALLY**
**O.S. No. 1306 of 2021**

**BETWEEN:**
**Battula Papa Rao** (Died Per LRs) and others ...Plaintiffs
**And**
**Smt. B.Usha** and others ...Defendants

**To**
**2. Rasmi Prabha Chand,** W/o. Prabha Chand, Aged 30 years Occ: Household, R/o. 1st Floor, H.No. 1-111/4/7, Plot No. 41, Hanumannagar, Kondapur, R.R. District, Hyderabad-500 084.
**3. Y.Rajashekar Reddy,** S/o. Not known, Aged about 32 years, Occ: Employee in TCS, R/o. Northern Portion of 2nd Floor, H.No. 1-111/4/7, Plot No. 41, Hanumannagar, Kondapur, R.R. District, Hyderabad-500 084.
**4. P.Sital Kumar,** S/o. Not known, Aged about 32 years, Occ: Pvt. Service, R/o. Southern Side Portion of 2nd Floor, H.No. 1-111/4/7, Plot No. 41, Hanumannagar, Kondapur, R.R. District, Hyderabad-500 084.

**Please take notice that** initially the Plaintiff No. 1 filed the above suit against the Defendants for recovery of mesne profits and other reliefs and died during pendency of suit on 14-01-2019 as such his LRs the Plaintiff Nos. 2 to 5 were came on record and filed neat copy of Amended Plaint before this Hon'ble Court and the Hon'ble Court was pleased to order notice to defendants Nos. 2 to 4 herein by way of Court and RPAD, accordingly Notice was sent to D2 to D4 at stated address are returned two times. Hence, the said Hon'ble Court Ordered to carry out the publication in respect of the D2 to D4 in **Namasthe Telangana Telugu Daily Newspaper on 28-11-2024.** The above **O.S. No 1306 of 2021 is posted on 19-12-2024.** Therefore, **D2 to D4 are requested to be present in the above Court on 19-12-2024 at 10-30 a.m.** otherwise the matter shall be decided in your absence. **Hence this Notice.**

**// BY ORDER OF THE COURT //**
**Sd/- BHEEMA PRAMODH KUMAR,**
**Counsel for Plaintiffs**
R/o. S.C.B. 7-27-259, Plot No. 94,
Beside Asha Officers Colony, Ramakrishnapuram,
Secunderabad-500 056. Telangana State,
**Cell: 9603726035.**